28న తిరుమలకు జగన్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఏపీ మాజీ సీఎం జగన్ ఈ నెల 28న కాలినడకన తిరుమలకు వెళ్లనున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను, స్వామి వారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ఏపీ సీఎం చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు 28న అన్ని దేవాలయాల్లో పూజలు నిర్వహించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, లడ్డూ పవిత్రతపై రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్ధాలాడుతున్నారని దుయ్యబట్టారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. B/E.EGS/08/2024-25, తేది: 24.09.2024

PUB/0947/24

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన 15.00 గం.వరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్ కోరుచున్నారు.

క్ర.సం.01, టెండర్ నె. B/E.29/I/ EGS/ 20/24-25, పని పేరు: BZA డివిజన్-1) విజయవాడ వేగన్ డిపో- వ్యాగన్ల మెయింటెనెన్స్ కొరకు మౌలిక సదుపాయాల ఆగమెంటేషన్. 2) COA: కోచింగ్ డిపోలో LHPB కోచ్‌ల అటెన్షన్ కొరకు ప్రస్తుతమున్న పిట్ ఎక్స్‌టెన్షన్ మరియు IOH లైన్లు 11 మరియు 12పై అదనపు తనిఖీ పిట్. 3) ELS/BZA- ఎలక్ట్రిక్ లోకోషెడ్, విజయవాడ వద్ద వీల్ రిపేర్ సదుపాయాల కొరకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు. పూర్తి చేయు కాలం: 12 నెలలు, టెండర్ విలువ: రూ.11534942.70, బయానా బిడ్ సెక్యూరిటీ: రూ.207700/- టెండర్ డాక్యుమెంట్ ధర: లేదు, ముగింపు తేది: 17.10.2024.

కాగోరు టెండర్‌దారులు ఏదేని టెండర్‌కు మార్పులు/ సవరణను గమనించుటకు టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్)/ విజయవాడ

టెండర్‌నోటీస్ నెం.B-E29-TRD-TNDR -12-24-25, తేది: 25.09.2024

PUB/0949/24

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు IREPS లో టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01, టెండర్ నె. B/E29-TRD-TNDR-12-2024-25 పని పేరు: BZA-GDR సెక్షన్: విజయవాడ డివిజన్- డిపాజిట్ పనుల క్రింద ''విజయవాడ- విశాఖపట్నం సెక్షన్‌లో డీప్ వాటర్ పోర్ట్ లైన్స్ వద్ద ప్రతిపాదిత ADB రోడ్ ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి OHEకు మార్పులు చేర్పులు. సుమారు విలువ: రూ. 51,61,189.68, పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ.1,03,200, ముగింపు తేది: 18.10.2024న 15.00 గం. టెండర్ ఫారం ధర: రూ. లేదు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/ విజయవాడ

టెండర్‌నోటీస్ నెం.59 to 61 _DRM_W_HYB తేది: 24.09.2024

PUB/0949/24

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 18.10.2024న 15.00గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1, టెండర్ నెం.: 59_DRM_W_ HYB, పని పేరు: 2 సంవత్సరాల (2024-26) కాలానికి ADEN/E-I/HYB & ADEN/E-II/ HBY అధికార పరిధిలో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ ట్యాంక్స్/ ఓవర్‌హెడ్ ట్యాంక్స్/ రూఫ్ ట్యాంక్స్ కలానుగత క్లీనింగ్. సుమారు విలువ: రూ.1,48,67,983, బయానా: రూ.2,24,300.

క్ర.సం.2, టెండర్ నెం.: 60_DRM_W _HYB, పని పేరు: SC-DHNE సెక్షన్: దూపాడు (DUU)-ట్రయిన్ ఆపరేషన్స్ సులభతరం చేయుటకు మరియు గూడ్స్ ట్రాఫిక్ డీల్ చేయుటకు రెండు అదనపు లూప్ లైన్స్. సుమారు విలువ: రూ.99,40,881, బయానా: రూ.1,98,800.

క్ర.సం.3, టెండర్ నెం.: 61_DRM_W_ HYB, పని పేరు: SC-MUE సెక్షన్:1) SSE/ P.W/ MED సెక్షన్ పరిధిలో సెస్ రిపేర్. (2024-25 షార్ట్‌లిస్ట్ చేయబడిన సెస్ రిపేర్ వర్క్- 86400Cum పార్ట్). సుమారు విలువ: రూ.1,12,10,561, బయానా: రూ.2,06,100.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, హైదరాబాద్

నెం. NW/148/WIII/Tender notice/2024-25, తేది: 25.09.2024

PUB/0950/24

టెండర్ వివరాలు www.ireps.gov.inలో ఇంతకుముందే అప్‌లోడ్ చేయబడినవి

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056, అథారిటీ: కో-ఆర్డ్, టెండర్ విలువ: రూ. 10534900.49, బయానా: రూ.202700.00, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు, పని వివరణ: పని పేరు- PAU- పూర్ణ స్టేషన్ వద్ద జంక్షన్ టైప్ అరేంజిమెంట్స్ మరియు PAU-AK లైన్‌కు సంబంధించి ఫేవరబుల్ క్రాస్‌ఓవర్ నిమిత్తం ప్రతిపాదన (అనగా UP & DN మెయిన్ లైన్ కామన్ లైన్‌గా). టెండర్ ఫారం ధర: రూ.0/-

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056 ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని రైల్వే ట్రాక్ పనులు ట్రాక్ మెయింటెనెన్స్ పని మినహా

పైన తెలిపిన టెండర్ 16.10.2024న 16.00 గం.కు ముగించబడును.

DEN/Co-ord/NED

NW/148/WIII/Tender notice/ GS/2024-25, తేది: 17.09.2024

PUB/0951/24

దిగువ తెలిపిన పని కొరకు ఓపెన్ టెండర్ మరియు టెండర్ వివరాలు www.ireps.gov.inలో ఇంతకుముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, అథారిటీ: Dy.CE/GS/NED, ప్రకటిత టెండర్ విలువ: రూ. 13,13,02,939.30, బయానా: రూ. 8,06,500, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు, పని వివరణ: SCR గతిశక్తి: నాందెడ్ డివిజన్: J-AWB సెక్షన్‌లో బద్నాపూర్-కర్మాడ్ స్టేషన్స్ (కి.మీ 19.47) మధ్య గేవ్‌రాయ్ వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రెండు లూప్‌లైన్స్) యొక్క కొత్త క్రాసింగ్ స్టేషన్. టెండర్ ఫారం ధర: రూ.0/-

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని బ్రిడ్జ్ మరియు ఫౌండేషన్‌లో మట్టిపని అమలు యొక్క ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పనులు

పైన తెలిపిన టెండర్ 18.10.2024న 15.00 గం.కు ముగించబడును.

Dy.చీఫ్ ఇంజినీర్/GS /నాందెడ్

A1217

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

ప్రైవేటు భవనానికి సర్కారీ సోకులు!

- శంషాబాద్ డబ్ల్యూటీసీ భవనంలో ఏఐ ఫెసిలిటీ సెంటర్
- అసంపూర్తి నిర్మాణంలో తాత్కాలిక కేంద్రం
- ట్రైసిటీల్లో అందుబాటులో సర్కారీ భవనాలు
- కపిల్ గ్రూపుతో ఐటీశాఖ ఒప్పందంపై ఆరోపణలు

ఫోర్త్ సిటీ.. 'ఫ్యూచర్' ట్రేడింగ్!

ప్రత్యేక కథనం - 8

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్.. ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఏఐ సిటీ నిర్మాణ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న సెంటర్. అంటే తాత్కాలిక కేంద్రమన్న మాట. ప్రభుత్వ పరంగా టీ-హబ్, టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ.. ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల చదరపు అడుగుల్లో విశాలమైన , అద్భుతమైన భవనాలు అందుబాటులో ఉండగా అసంపూర్తి అద్దె భవనంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పుడు పూర్తవుతుందో తెలియని ఈ భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి రానున్న రోజుల్లో ఎంతో ప్రాధాన్యం ఉండనుందని కేసీఆర్ ప్రభుత్వం ఆదిలోనే గుర్తించింది. అందుకే హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024 నిర్వహించేందుకు గతంలోనే చొరవ తీసుకుంది. కొన్నిరోజుల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏఐ ప్రాధాన్యత దృష్ట్యా 'ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024'ను నిర్వహించింది. ఈ క్రమంలోనే ఏఐ సిటీని ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, సిటీ నిర్మాణం పూర్తయ్యే వరకు కార్యకలాపాలు, పురోగతి, ఇతరత్రా వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు ఒక కేంద్రం కావాలి. అదే ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్. దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సమ్మిట్ వేదికగానే రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. కాకపోతే ఆ కేంద్రాన్ని శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రం (వరల్డ్ ట్రేడ్ సెంటర్)లోని రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇదే అందరినీ విస్మయానికి గురి చేసింది.

ఇంతకీ ఏమిటీ డబ్ల్యూటీసీ?

దేశంలోనే అతిపెద్ద వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామంటూ జూన్ 2022 నగరానికి చెందిన కపిల్ గ్రూపు ఆర్భాటంగా ప్రకటించింది. శంషాబాద్ విమానాశ్రయం తూర్పు ముఖం దగ్గర శ్రీశైలం హైవేను అనుకొని 50-60 ఎకరాల్లో 12 అంతస్తులతో కూడిన భవనాన్ని నిర్మిస్తామని చెప్పింది. ఇందుకోసం సుమారు రూ.4 వేల కోట్లను పెట్టుబడిగా పెడుతున్నట్టు ప్రకటించింది. కారణాలు ఏవైనా ఆ ప్రాజెక్టు ఇప్పటివరకు పూర్తి కాలేదు. కేవలం గ్రౌండ్ ఫ్లోర్ సహా మూడు అంతస్తులతో కూడిన రెండు టవర్ల నిర్మాణం మాత్రమే ఇప్పటికీ పురోగతిలో ఉంది. అంటే మూడేండ్ల కిందట మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రస్తుతం వేగంగా పనులు కొనసాగించినా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టే అవకాశం ఉంది. ఇలాంటి అసంపూర్తి భవనాల్లో ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

ఒప్పందంలోని షరతులేమిటో?

శంషాబాద్ విమానాశ్రయం తూర్పు వైపు నిర్మిస్తున్న డబ్ల్యూటీసీ శంషాబాద్ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తవుతుందని కంపెనీ చెప్తున్నది. అలాంటప్పుడు ఏడాది తర్వాత పూర్తయ్యే భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. ఆ మేరకు ఒప్పందం కూడా పూర్తయినట్టు తెలుస్తున్నది. అయితే, ఆ ఒప్పందంలో ఏముందనేది మాత్రం బయటికి రావడం లేదు.

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి

91827 77711

ఏడాదికి గాని పూర్తికాని భవనంలో తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేయాలనుకోవడం ఒక ఎత్తయితే, ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం తరపున సదరు గ్రూపునకు ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు ఏమిటన్నవి తెలియరాలేదు. భవనం పూర్తయ్యాక సెంటర్ ఏర్పాటు చేస్తారా? లేదంటే భవనం పూర్తికి ప్రభుత్వ పరంగా ఆర్థికంగా చేయూత అందిస్తారా? అసలు ఆ భవనాన్ని ఎంచుకోవడానికి కారణం ఏమిటి? ఇలా అనేక సందేహాలు అందరి మెదళ్లను తొలుస్తున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

టీ హబ్ కేంద్రంగా 60కి పైగా ఏఐ స్టార్టప్‌లు

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-హబ్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయస్థాయిలో టెక్నాలజీ స్టార్టప్‌లకు కేంద్రంగా మారింది. ఐటీ కారిడార్‌లో అత్యంత విశాలమైన ప్రాంగణంలో ఉన్న టీ-హబ్‌లో రకరకాల టెక్నాలజీ స్టార్టప్‌లు ఉన్నాయి. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కి సంబంధించిన టెక్నాలజీ స్టార్టప్‌లే 60కి పైగా ఉన్నాయి. ఇక్కడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏఐ స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రత్యేకంగా వ్యవస్థలు కూడా ఏర్పాటయ్యాయి. స్టార్టప్‌లకు, ఐటీ కంపెనీలకు ఎంతో అనుకూలంగా ఉండే ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పైగా ఐటీ శాఖకే చెందిన భవనం కావడంతో పైసా ఖర్చు లేకుండా ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటవుతుంది. ఇదే కాకుండా టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో అనేక భవనాలు కూడా ఉన్నాయి. సర్కారు మనసు పెడితే రెండు లక్షల చదరపు అడుగులు అనేది అత్యంత సులువైన ప్రక్రియ. కానీ వీటిని కాదని ప్రైవేటు సంస్థకు చెందిన భవనంలోనే ఏర్పాటు చేయడం వెనక మర్మమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఇంకో ఆసక్తికర అంశమేమంటే, ఏఐ సిటీ 200 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ప్రస్తుతం నిర్మాణ రంగంలోని పరిజ్ఞానం, వనరుల దృష్ట్యా రెండు లక్షల చదరపు అడుగుల్లో ఒక భవనాన్ని నిర్మించడమనేది అత్యంత సులువైన ప్రక్రియ. ఈ క్రమంలో అక్కడే ఒక తాత్కాలిక భవనాన్ని నిర్మించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఏఐ సిటీ పూర్తయిన తర్వాత ఈ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసిన భవనాన్ని కూడా వినియోగించుకోవచ్చు. అయినప్పటికీ అసంపూర్తి, ప్రైవేటు భవనాన్ని ఎంచుకోవడం వెనక అసలు ఉద్దేశం వేరే ఉందన్న చర్చ జరుగుతున్నది.

అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల ఆందోళనబాట

- ఫైన్‌ఆర్ట్స్ వర్సిటీకి స్థల కేటాయింపుపై వ్యతిరేకత
- నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్
- జేఏసీగా ఏర్పడిన యూనివర్సిటీ ఉద్యోగులు
- ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక

వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం(బీఆర్‌ఏవోయూ)లో పదెకరాల స్థలాన్ని ప్రభుత్వం జేఎన్‌ఎఫ్‌ఏయూకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ వర్సిటీ ఉద్యోగులు ఆందోళనబాట పట్టారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడిన ఉద్యోగ సంఘాలు బుధవారం వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ పల్లవి కాబడే, కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీ మహేశ్వర్‌గౌడ్ మాట్లాడారు. తమ వర్సిటీ స్థలాన్ని ప్రభుత్వాలు ధారాదత్తం చేయడం తగదని వారు హితవు పలికారు. వర్సిటీకి కేటాయించిన 53 ఎకరాల్లో టీశాట్‌కు 5, కేబుల్ బ్రిడ్జికి 4 ఎకరాల చొప్పున కేటాయించారని, మరో 5 ఎకరాల స్థలం దుర్గం చెరువు నీట మునిగిందని తెలిపారు. వర్సిటీలో ఇంకా మల్టిమీడియా, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ సెంటర్ భవనాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నిర్మించాల్సి ఉన్నదని చెప్పారు. సరైన వసతులు లేక అధ్యాపకులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఈ దశలో పదెకరాల స్థలాన్ని జేఎన్‌ఎఫ్‌ఏయూకు కేటాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. స్థల కేటాయింపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే వచ్చేరోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో జేఏసీ నాయకులు రవీంద్రనాథ్, వెంకటేశ్వర్లు, నారాయణరావు, బానోత్ ధర్మ, ఎం రేషేంద్రమని, పుష్పా చక్రపాణి, మాధురి, మేరి సునంద, పీ వెంకటరమణ, ఎల్వీకే రెడ్డి, హబీబుద్దీన్, కాంతం ప్రేమ్‌కుమార్, యాకేష్ దైద, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ అమలు చేయండి

- 'ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు'లను రెగ్యులర్ చేయాలి: మారం జగదీశ్వర్

వేములవాడ, సెప్టెంబర్ 25: దేవాదాయశాఖ ఉద్యోగులకు ఇప్పటికే నాలుగు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం మూడింటిని ఈ పండుగలోగా విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 261 జీవోను సవరించి ఉద్యోగులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి న్యాయం చేయాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హోటల్ ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. దేవాదాయ శాఖలో 1975 నాటి క్యాడర్ స్ట్రెంత్‌నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఐదేండ్లకోసారి క్యాడర్ స్ట్రెంత్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. 317జీవో తీసుకొచ్చి జోనల్ వ్యవస్థలో బదిలీచేసి ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు.

మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఒంగోలు మాజీ ఎంపీ, దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ (78) అనారోగ్యంతో కన్నుమూశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆమె చెన్నైలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. మాగుంట పార్వతమ్మ 1996లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఒంగోలు నుంచి ఎంపీగా గెలుపొందారు. 2004లో కావలి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012లో ఒంగోలు అసెంబ్లీ నుంచి పోటీచేసి ఓటమి చెందారు. పార్వతమ్మ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు.

రైతులకు కంగన క్షమాపణ

రైతు చట్టాలపై వ్యాఖ్యలు వెనక్కి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: తన దురుసు వ్యాఖ్యలతో నోరు పారేసుకున్న నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ రైతులకు క్షమాపణ చెప్పారు. 2021లో కేంద్రం రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలంటూ ఆమె ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వివాదాస్పద రైతు చట్టాలపై తాను చేసిన వ్యాఖ్యలు చాలామందిని అసంతృప్తి, బాధకు గురి చేశాయని, దీనికి తనను క్షమించాలని ఆమె కోరారు. 'కొద్ది రోజుల క్రితం రైతు చట్టాలపై మీడియా నన్ను కొన్ని ప్రశ్నలు వేసింది. గతంలో రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలని నేను ప్రధాని మోదీని కోరుతానని చెప్పా. అయితే నేను చేసిన ఈ ప్రకటన చాలామందిని బాధించింది. నేను నా ప్రకటనను వెనక్కి తీసుకుంటూ క్షమాపణలు చెబుతున్నా. నేనొక బీజేపీ కార్యకర్తను. నేను చేసే ప్రకటనలు పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి తప్ప, వ్యక్తిగతంగా ఉండకూడదు' అని ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కాగా, కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమైనవని, వాటికి పార్టీతో సంబంధం లేదని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అంతకు ముందు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విమానాల పొగతో భూమిపై ఉష్ణోగ్రతల పెరుగుదల

లండన్: విమానాల నుంచి వెలువడే పొగ మేఘాలు ఆకాశంలో దుప్పటి మాదిరిగా పని చేస్తాయని, ఫలితంగా భూమిపై ఉష్ణోగ్రతలు పెరుగుతాయని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు హెచ్చరించారు. ఈ మేఘాలను తగ్గిస్తే, భూమి వేడెక్కడంలో వైమానిక రంగం చూపే ప్రభావం 40 శాతం తగ్గుతుందని చెప్పారు. చల్లని, తేమ గల గగనతలంలో విమానాలు ప్రయాణించినపుడు నిరంతరాయమైన మేఘం కమ్ముకుంటుందన్నారు. దీనిని నివారించడం కోసం విమానాలు తమ మార్గాలను మార్చుకోవాలని సలహా ఇచ్చారు. ఐదేండ్లలో చేపట్టాల్సిన చర్యలను తాము సిఫారసు చేశామని, వీటి ప్రభావాన్ని పరీక్షించడం కోసం వైమానిక పరిశ్రమ కృషి చేయాలనిపరిశోధకుల సంయుక్త నివేదిక కోరింది.

ఆర్థిక శాఖలో అక్రమ ప్రమోషన్

- వెంటనే ఉప సంహరించుకోవాలి
- చీఫ్ సెక్రటరీకి ట్రెజరీ ఉద్యోగుల ఫిర్యాదు

ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు వినతిపత్రం సమర్పిస్తున్న 'తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్' నాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఆర్థిక శాఖలో ఓ అధికారికి అక్రమంగా ప్రమోషన్ ఇచ్చారంటూ 'తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్' ఆరోపించింది. ఆ ప్రమోషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫైనాన్స్ విభాగంలో పనిచేస్తున్న ఎన్ మంగమ్మ అనే సెక్షన్ ఆఫీసర్‌ను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా (సీఏవో) నియమిస్తూ ఈ నెల 23న ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రమోషన్‌పై ఉద్యోగులు అభ్యంతరం చెప్తున్నారు. సర్వీస్ నిబంధనల ప్రకారం సెక్షన్ ఆఫీసర్‌ను బదిలీ లేదా ఉద్యోగోన్నతిపై పంపితే అకౌంట్స్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్ లేదా జిల్లా ట్రెజరీ అధికారిగా పంపాల్సి ఉంటుందని, అంతేగానీ సీఏవో/డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. సీనియార్టీని పరిగణనలోకి తీసుకొని డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ నుంచి వచ్చిన సిఫారసుల మేరకే పదోన్నతులు కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ మంగమ్మకు సెక్షన్ ఆఫీసర్ నుంచి ఏకంగా సీఏవోగా ప్రమోషన్ కల్పించారని పేర్కొన్నారు. ఇది అన్యాయమని, ఈ చర్యతో సీనియార్టీ జాబితాలో ఉన్న ఏవోలు, ఏడీలు, డీటీవోలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ ప్రమోషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పరశురాం, వైస్ ప్రెసిడెంట్ శిరీష, కోశాధికారి జగన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'గట్టి' సిఫారసు?

ఆర్థిక శాఖలో సంచలనంగా మారిన అక్రమ పదోన్నతి వెనుక 'గట్టి' సిఫారసు ఉన్నట్టు సచివాలయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వివిధ కారణాలతో ఈ శాఖలో నాలుగేండ్లుగా ఎలాంటి పదోన్నతులు కల్పించడం లేదని ఉద్యోగులు చెప్తున్నారు. సర్వీస్ నిబంధనలు, ఇతర కారణాలు అంటూ సాకులు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎంతో సీనియార్టీ ఉన్న ఉద్యోగులు సైతం పదోన్నతులు లేకుండా ఏవోలుగా, ఏడీలుగా, డీటీవోలుగా పదవీ విరమణ చేయాల్సి వచ్చిందని చెప్తున్నారు. కానీ.. మంగమ్మ విషయంలో నిబంధనలన్నీ తుంగలో తొక్కారని.. డీపీసీ సిఫారసులు లేకుండానే, సీనియార్టీకి మించి పదోన్నతి ఇచ్చారని మండిపడుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని తొమ్మిది నెలల్లో నాలుగైదు సార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని వాపోతున్నారు.

- ఆరోగ్య ప్రదాత కేసీఆర్

ఇటీవల విడుదలైన ఫలితాల్లో సింగరేణి వైద్య కళాశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించడంపై రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ హర్షం వ్యక్తంచేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో